## ఘనంగా బతుకమ్మ వేడుకలు



చింతకుంటలో బతుకమ్మ వేడుకల్లో ఆల మంజుల

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), అక్టోబర్ 16 : చిన్నచింతకుంట మండల కేంద్రంలో సోమవారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి ఆల మంజుల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బతుకమ్మ వేడుకలకు హాజరయ్యారు. రంగురంగుల పూలతో తయారు చేసిన బతుకమ్మలను తలపై పెట్టుకొని మహిళలతో కలిసి సంబురాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణాసుధాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ రాజేశ్వరీ, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## 'ఆరు గ్యారెంటీ'ల కంటే అద్భుతం

బాలానగర్, అక్టోబర్ 16 : కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల కంటే బీఆర్ఎస్ ప్రకటించిన మ్యానిఫెస్టో అద్భుతమని జెడ్పీటీసీ కల్యాణి సోమవారం ప్రకటనలో పేర్కొన్నా రు. రూ.400కే గ్యాస్ సిలిండర్, పేదలకు రేషన్ షాపులో సన్నబియ్యం, కేసీఆర్ బీమా పథకంలో ఎల్‌ఐసీ ద్వారా పేదలకు రూ.5లక్షల జీవిత బీమా, అసరా పింఛన్ ద్వారా వృద్ధులకు రూ.5వేల వరకు, దివ్యాంగులకు రూ.6వేల వరకు పెంచనున్నట్లు చెప్పారు. అక్రిడేషన్ కలిగి ఉన్న జర్నలిస్టులకు గ్యాస్ సిలిండర్ రూ.400కే, మహిళలకు రూ.3వేల జీవనభృతి అందించడం, ఇండ్ల స్థలాలు లేని పేదలకు ఇండ్ల స్థలాలు, అసైన్ ల్యాండ్‌పై పూర్తిగా హక్కు రైతులకు కలిగించనున్నట్లు పేర్కొన్నారు.

## సర్పంచ్ ఖలీల్‌కు ఉత్తమ అవార్డు అందజేత



సర్పంచ్ ఖలీల్‌కు అవార్డు అందజేస్తున్న నల్లా రాధాకృష్ణ

బాలానగర్, అక్టోబర్ 16 : బహుజన సాహిత్య అకాడమీ ద్వారా ఉత్తమ సేవా అవార్డును అందుకున్నట్లు మండలంలోని నేరళ్లపల్లి సర్పంచ్ ఖలీల్ తెలిపారు. సోమవారం ఢిల్లీలో రాష్ట్ర కార్యాలయంలో బహుజన సాహిత్యం అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణచే ప్రశంసా పత్రం, అవార్డును అందుకున్నట్లు తెలిపారు.

## సీఎం సభకు భారీగా తరలిరావాలి

రాజాపూర్, అక్టోబర్ 16 : ఈనెల 18న జడ్చర్ల పట్టణంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వాహించే సీఎం కేసీఆర్ సభకు మండల ప్రజలు, బీఆర్ఎస్ శేణులు భారీగా తరలిరావాలని జెడ్పీటీసీ మోహన్‌నాయక్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీశైలంయాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని ముదిరెడ్డిపల్లి, రాయపల్లి, నందిగామ, నర్సింగ్ తండా, మోత్కులకుంటతండా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులతో సమావేశం నిర్వహించారు. సీఎం సభను విజయవంతం చేసేందుకు మండలంలోని రైతులు, మహిళలు, యువకులు భారీ ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు బచ్చిరెడ్డి, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు నర్సింహులు, రమేశ్ నాయక్, నరహరి, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

బాలానగర్, అక్టోబర్ 16 : ఈనెల 18న జడ్చర్లలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని బీఆర్ఎస్ యూత్ వింగ్ మండలాధ్యక్షుడు సుప్ప ప్రకాశ్ కోరారు. సోమవారం మండలంలోని నేరళ్లపల్లి, ఉటుకుంటతండాలో యువకులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని యువకులు, నాయకులు, ప్రజాప్రతినిధులు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు జమీర్ పాషా, ఎంపీటీసీ లింగూనాయక్, నాయకులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌ను మూడోసారి సీఎం చేయడానికే ఓట్లు అడుగుతున్నాం

◆ ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి

జడ్చర్ల, అక్టోబర్ 16 : బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్‌ను మూడో సారి ముఖ్యమంత్రిని చేయడానికే ఓట్లు అడుగుతున్నామని ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం జడ్చర్ల మున్సిపాలిటీకి చెందిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. 9 వార్డులకు చెందిన నాయకులు, కార్యకర్తలకు ఒక్కో చోటున సమావేశం నిర్వహించారు. ముందుగా గౌడ ఫంక్షన్‌హాల్‌లో పాతబజార్, చైతన్యనగర్, నల్లకుంట, పద్మావతికాలనీ తదితర కాలనీలకు చెందిన వారు, చంద్రాగార్డెన్స్‌లో నిమ్మబావిగడ్డ, శాంతినగర్, నాగసాల, గంజ్, గౌరిశంకర్‌కాలనీ, రాజీవ్‌నగర్ తదితర కాలనీలకు చెందిన వారికి. బీఆర్‌రెడ్డి గార్డెన్స్‌లో కావేరమ్మపేట, జడ్చర్ల, హౌసింగ్‌బోర్డు, ఇందిరానగర్ తదితర కాలనీలకు చెందిన వారికి సమావేశం నిర్వహించారు. మూడుచోట్లలో నిర్వహించిన సమావేశాలకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 55 సంవత్సరాలు దేశంలో కాంగ్రెస్ పార్టీ, 15 సంవత్సరములు ఉమ్మడి రాష్ట్రంలో టీడీపీలు పాలించాయని, కాని ప్రజలకు విద్యుత్, తాగునీటి అందించలేకపోయావన్నారు. బీఆర్ఎస్ పాలనలో ప్రతి ఇంటికి ఒక పథకం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

అందుతుందన్నారు. పంటలు సంవృద్ధిగా పండుతున్నాయన్నారు. పరిశ్రమలు రావడంతో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓట్లువస్తే కరువస్తుందని ఎద్దేవా చేశారు. ఈనెల 18న జడ్చర్లలో నిర్వహించే సీఎం కేసీఆర్ బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సంగీతనాటక అకాడమీ రాష్ట్ర మాజీ చైర్మన్ శివకుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి, కౌన్సిలర్లు ప్రశాంత్‌రెడ్డి, దేవా, సతీశ్, జ్యోతి కృష్ణారెడ్డి, మహేశ్, సారిక, ఉమాదేవి, చైతన్య, నవనీతకొండల్, శ్రీశైలమ్మనర్సింహులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మురళి, లక్ష్మయ్య, ముడాడైరెక్టర్లు శ్రీకాంత్, ప్రీతం, నాయకులు ఉన్నారు.

## సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు ఏర్పాట్లు

◆ భారీ జనసమీకరణకు సిద్ధం

జడ్చర్లటౌన్, అక్టోబర్ 16 : అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉమ్మడి జిల్లాలో మొట్టమొదటగా ఈనెల 18వ తేదీన జడ్చర్లలో నిర్వహించనున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద బహిరంగ సభకు అన్ని విధాల ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. సీఎం కేసీఆర్ సభాస్థలి వద్ద ఏర్పాట్లు చేపట్టారు. విశాలమైన వేదికతో గ్యాలరీలను ఏర్పాటు చేస్తున్నారు. వీఐపీ, మీడియా గ్యాలరీలతో పాటు ప్రజాప్రతినిధులు, కార్యకర్తల కోసం గ్యాలరీలను ఏర్పాటు చేస్తున్నారు. అలాగే సీఎం కేసీఆర్ సభకు ప్రజలు పెద్ద ఎత్తున్న తరలిరానున్న నేపథ్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే సభస్థలికి కొద్దిదూరంలోనే హెలిప్యాడ్‌ను ఏర్పాటు చేశారు. ఇందుకు సంబంధించిన పనులు త్వరితగతిన జరుగుతున్నాయి. అదేవిధంగా సీఎం కేసీఆర్ జడ్చర్ల వేదికగా ఎన్నికల ప్రచారం మొదలెట్టనున్న నేపథ్యంలో సీఎం కేసీఆర్ సభకు భారీ జనసమీకరణ తర



సీఎం కేసీఆర్ సభకు సిద్ధమవుతున్న వేదిక

లించేందుకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధమయ్యారు. ఇప్పటికే నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు సమావేశాలు నిర్వహించి సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దాదాపు లక్షకు పైగా జనం సీఎం కేసీఆర్ సభకు హాజరుకానున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ నాయకులు ఏర్పాట్లను గావించడంలో నిమగ్నమయ్యారు.

## జోరుగా చేరికలు

జడ్చర్ల, అక్టోబర్ 16 : బీఆర్ఎస్ పార్టీలో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు జోరుగా చేరుతున్నారు. సోమవారం జడ్చర్ల మండలం కొండేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అదేవిధంగా మున్సిపాలిటీలోని ఇందిరానగర్, కావేరమ్మపేట గ్రామానికి చెందిన 1వ వార్డుకు చెందిన బీజేపీ బూత్ అధ్యక్షుడు చంటి, బీజేవైఎం ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, సోషల్ మీడియా ఇన్‌చార్జి చారిలు సహా 40మంది గోనెల ఆంజనేయులు, రామ్మోహన్‌ల ఆధ్వర్యంలో సోమవారం జడ్చర్లలోని బీఆర్‌రెడ్డి గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో వీరంతా బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలను వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తోనే రాష్ట్రం, నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. మతంపేరిట రాజకీయాలు చేసే మతపార్టీలు మాకొద్దని, తొమ్మిదిఏండ్లుగా అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్ అభివృద్ధి, సంక్షేమ ఫలాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. కొండేడులో కాంగ్రెస్‌పార్టీకి జెండా మోసేవారే లేకుండా పోయారని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఉన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

బాలానగర్, అక్టోబర్ 16 : మండలంలోని తిరుమలగిరి సర్పంచ్ కేస్లిబాయి భర్త హున్య నాయక్ ఆదివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సోమవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సింగిరేణి ఫైనాన్స్ డైరెక్టర్, ఐఆర్ఎస్ బలరాం నాయక్, వైస్ ఎంపీపీ వెంకటాచారి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, ఏఎంసీ చైర్ పర్సన్ రజిని, గిరిజన రాష్ట్ర నాయకుడు లక్ష్మణ్ నాయక్, జగన్ నాయక్, గణేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## సభను విజయవంతం చేయాలి



మిడ్జిల్ : సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సుదర్శన్

జడ్చర్లటౌన్/నవాబ్‌పేట/మిడ్జిల్, అక్టోబర్ 16 : ఈనెల 18వ తేదీన జడ్చర్లలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని జడ్చర్ల మండల బీఆర్ఎస్ యువత అధ్యక్షుడు వీరేశ్ పిలుపునిచ్చారు. మండలంలోని గొల్లపల్లి, ఆల్వాన్‌పల్లి, కుర్వగడ్డపల్లి, తంగెళ్లపల్లి, గుట్టకాడిపల్లి గ్రామాల్లో సోమవారం యూత్ వింగ్ నాయకులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ బహిరంగసభకు పెద్ద ఎత్తున్న యువకులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. అదేవిధంగా నవాబ్‌పేట మండలం పోమాల, కొల్లూరు, చౌడూర్, ఇప్పటూర్, కారుకొండ, నవాబ్‌పేట తదితర గ్రామాల్లో ఈనెల 18వ తేదీన జడ్చర్లలో నిర్వహించే సీఎం కేసీఆర్ సభకు జనసమీకరణ చేయడం కోసం ఎంపీపీ అనంతయ్య, జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి పర్యటించారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ నాయకుల సమావేశాల్లో వారు మాట్లాడారు. ప్రతి గ్రామం నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున జనాలను సమీకరించి సీఎం సభకు తరలించాలని కోరారు. మిడ్జిల్ మండల కేంద్రంతోపాటు వాడ్యాల్, కొత్తపల్లి, బోయిన్‌పల్లి, చిల్వేర్, అయ్యవారిపల్లి, వేముల తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాండు, ఎంపీపీ సుదర్శన్, జెడ్పీటీసీ శశిరేఖ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 18న జడ్చర్లలో నిర్వహించే సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో యూత్ వింగ్ నాయకులు పురుషోత్తం, సతీశ్‌నాయక్, శంకర్, మల్లేశ్, గొల్లపల్లి సర్పంచ్ రాజేశ్వర్‌రెడ్డి, సత్యం, శేఖర్, అంజమ్మ, చెన్నకేశవులు, జంగయ్య, సింగిల్‌విండో చైర్మన్ నర్సింహులు, వైస్ ఎంపీపీ సంతోష్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ చందర్‌నాయక్, మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ పాశం కృష్ణయ్య, సర్పంచులు గోపాల్‌గౌడ్, సౌజన్యరఘు, కృష్ణయ్య, గౌసియా అబ్దుల్లా, డీసీఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ రాంప్రసాద్, యూత్ వింగ్ మండలాధ్యక్షుడు శ్రీను, ప్రధాన కార్యదర్శి రఘుగౌడ్, సర్పంచులు రాధిక, మంగమ్మ, సంయుక్తరాణి, సునీత, నాయకులు సుధాబాల్‌రెడ్డి, శ్రీనివాసులు, బాలు, జైపాల్ రెడ్డి, నర్సింహారెడ్డి, భద్రయ్య, శేఖర్, గోపాల్, బంగారు, భీమ్‌రాజు, మల్లయ్య, నాగరాజు, భాస్కర్, ఆంజనేయులు, కుమార్, రాజు, శివ పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి సమిష్టిగా పనిచేయాలి

◆ ఎంపీపీ సుశీల

రాజాపూర్, అక్టోబర్ 16 : గ్రామాల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కష్టపడి పనిచేయాలని ఎంపీపీ సుశీల అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సుశీల అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా వివిధ శాఖల అధికారులు మూడు నెలల్లో మండలంలో చేసిన అభివృద్ధి ప్రగతి నివేదికను చదివి వినిపించారు. రాజాపూర్, రాఘవపూర్, కుత్నేపల్లి, రాయపల్లి, దొండ్లపల్లి గ్రామాల్లో విద్యుత్ సమస్య పరిష్కరించాలని సర్పంచులు అధికారులకు విన్నవించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని కోరారు. గ్రామాల్లో విద్యుత్ సమస్య, తాగునీటి సమస్య, పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీదేవి, ఎంపీ వో వెంకట్రాములు, డిప్యూటీ తాసీల్దార్ భరత్‌కుమార్, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సుశీల